
# కథ అడ్డం తిరిగిందా?



ఉద్యోగరీత్యా దూరంగా ఉన్న నాకు, మా ఊరుపేరు వినబడినా, ఆ ఊరునుండి వచ్చిన మనిషి కనిపించినా అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుంది. బహుశా నాకేగాదు. తన స్వస్థలం వదిలి, పాత రోజులను నెమరువేసుకొనే ప్రతి వ్యక్తికీ ఇది సహజమేనేమో! అక్కడ స్నేహితులతో గడిపిన రోజులు, ఆడిన ఆటలు గుర్తుకు వస్తే, ఒడలంతా పులకరిస్తుంది. మళ్ళీ ఆ రోజులు రావనిపిస్తుంది. రోజులు...

బియస్సీ పట్టా పుచ్చుకొన్న పిమ్మట ఉద్యోగం కోసం ఆంధ్రరాజధానికి వచ్చిపడ్డాను. సాగరంలోని అలల్లా వెలుస్తున్న డిపార్టుమెంటులు నే నంటే నే నంటూ నా మీద విరుచుకుపడ్డాయి (అప్పట్లో లెండి, ఇప్పుడు కాదు.) ఎటు పోవాలో అర్థంగాక ఇబ్బందిగా మొహం పెట్టేను. నా ఇబ్బందిని అవేమీ గ్రహించినట్లు కనబడ్లేదు, సరిగదా మీదకెగబడినట్లు, రోజుకు రెండు మూడు పిలుపులు, దేనిలో ఒక దానిలో ఇరికితే తప్ప, ఈ బాధ తప్పదనుకొని, చీటీలు వ్రాసి కళ్ళు మూసి లాటరీ తీసి మరి ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటులో చేరిపోయేను. ఉద్యోగపు ఊబిలో చిక్కుకుండా ఉండాలేగాని చిక్కుకొన్నపిమ్మట హరిహరాదులు వచ్చినా ఊడి ఒక్కసారైనా బయటకు రావడం సాధ్యం గాదు.

"అయ్యా, మా ఊరు వదిలి మూడు వసంతాలు దాటిపోయాయి. ఒక్క రెండు రోజులు సెలవిప్పిస్తే

తనదైన పాటను తాదాత్మ్యంతన్నా మిన్నగా ఒప్పిస్తూ, "ఇప్పటికి ఆ ఊర్వశిని వెంటవేసుకుని విశ్వామిత్రునికి తీసుకొచ్చి ఇచ్చేయకుంటా'' అని చేతులు కట్టుకొని, వినయంగా విన్నవించేసి, ఇప్పటివరకు కలం పుచ్చుకొని రాస్తున్న సూపర్వైజర్ సిరా అయిపోయినట్టనిపించి, గట్టిగా విదిలించి, తల పైకెత్తేడు. ఆ విదిలించిన సిరా మొహం దగ్గర ప్రారంభించి షర్టు చివరికంటా తోకచుక్క ట్రేడుమార్కులా నా మీద పడి వ్యాపించింది. కోపిష్ఠిమార్కు మొహంతో నిలబడిన నన్నుచూసి తన ముప్పయిరెండు పళ్ళకున్న సౌందర్యం ఒలకబోస్తూ లేదన్నట్టు ( అహా! కాలినోస్ టూత్ పేస్టు ప్రకటనలా) ఇకిలిస్తూ "వ్యాట్ మిస్టర్ ఇజ్ వాట్ ఫర్ యూ ఆర్ స్టాండింగ్ హియర్'' అనేసరికి నాకు అరికాలి మంట నెత్తికెక్కినట్లయింది. అంత వినయంగా విన్నవిస్తే రెడ్డివచ్చే, మొదలాడ మన్నట్టు మళ్ళీ ప్రారంభించమంటాడు.

సిరా విదిలించిన నేరానికి సారీ అయినా అంటాడేమోనని ఆశిస్తే, అసలు విషయమే విననట్టు "వ్యాట్. . ." అంటూ మొదలెట్టేడు. అయినా అంతరం ఏది. వసుదేవు డంతటివాడే గాడిదకాళ్ళు పట్టుకొన్నాట్ట. పైగా మా సూపర్వైజర్ మాత్రం తక్కువ తిన్నాడా?

ఇందాకటి భావను పోజును సెట్ చేసుకొని, అదేదీలిగా విశ్వామిత్ర ఉట్టిపడేలా పాడిందే పాడరా అని ప్రారంభించేను. ఈ సారి నా మాటలు కొన్నంత వారిలోకి దూరినట్టు ఆ ముఖకవళికలే చెబుతున్నాయి. కొట్టు తెరవగానే అరువు బేరం తగిలితే షావుకారు పెట్టే చిరాకుమొహంలాఉయన మొహం కనిపించేప్పటికి నా కున్న ఉత్సాహం కాస్తా నీరు గారిపోయింది. కాసేపు పైకప్పు వంక చూసేడు. ఏమంటాడోనన్న ఆత్రతతో ఆయనవంకే చూస్తున్నాను. ఆయనకు చిరాకుతో కనుబొమల మధ్య పడ్డముడి, క్రమేపి అంతరించింది. నాలో ఆశ చిగురించింది.

ఆయనకేదో గుర్తు వచ్చినట్టు గబగబ పెన్నుతో మళ్ళీ గీకటం మొదలెట్టేడు. అంటే ఆలోచిస్తున్నాడని నా సిద్ధాంతం కాదన్నమాట. నాకు ఎక్కడలేని కోపం వచ్చింది. 'హారీ దురాత్మా! తోటి ఉద్యోగస్థుణ్ణి ఎంతో వినయంగా చెప్పుకొంటే విననట్టు నటిస్తావా? ఈ క్షణాన నిన్ను నమిలి మింగితే నీ కేమిటి దిక్కు. నీ ?క్కు ఎప్పుడో చేస్తాను. సీరియస్‌గా పైకప్పుకేసి మొహమెత్తి చూస్తున్నావు. అది క్రిందయాంగిలుకు మారేలా కొడితే ఆపేగాడెవడు?' అని నా మనస్సు పరిపరివిధాల తొక్కింది. చెయ్యి రెండో చేతి ఫుల్‌హాండు షర్టు చేతినుండి విప్పేసి విసురుగా వెనక్కి లాగింది. నా కళ్ళలో నిప్పులు కురుస్తుండగా ( అని నే ననుకొన్నాను) ఆయన తలెత్తి నా వంక చూసేడు. అంతవరకు నన్నాక్రమించుకొన్న ఒళ్ళు తెలిని ఉష్ణోగ్రత ఏమైందో నాకు తోచలేదు. ఆహా! ఆ చూపులో అలనాటి భస్మాసురుణ్ణి మరిపించిన మోహిని వ్యాకం ఉండి ఉండాలి. అందుకే అన్నారు. 'మొట్టినా ఉంగరాల చేతితో మొట్టితే అందంగా ఉంటుం'దని. మరో విషయం. అలనాటి శ్రీ కృష్ణపరమాత్మ, అలా ఎదటి మనిషి కళ్ళలోకి చూస్తే, వెంటనే ఆ వ్యక్తి పరమాత్మయందు అవ్యక్తానురాగంతో నిండి

*పరాధీనపు బ్రతుకు బాటలో కాలుపెట్టినవాడికి ఈ జన్మలో మోక్షం ఉండదు. వ్యక్తిగతంగా ఉండే కోర్కెలు అన్నీ గతంలో పాతిపెట్టవలసిందే. నాలుగునాళ్ళు సెలవు దొరికితేచాలు స్వర్గారోహణ పర్వంలోకి వచ్చినట్లే భావిస్తాడు — అందుకుముందు మానసికంగా యుద్ధాలు, సంధులు, రాయబారాలు ... ఎన్ని ఉంటవు ...*

పోయేవారట! ఈ ట్వెంటియత్ సెంచరీలో అంతటి శక్తి ఎవరికున్నదంటే, గవర్నమెంటు ఆఫీసర్లకే. అది వాళ్ళ కాపీరైటు. మా సూపర్వైజర్ అప్పుడే ఈ లోకంలోకి వచ్చినట్టుగా మాట్లాడేడు.

"ఏమిటీ, సెలవు కావాలా? ఎందుకని?" అంటూ తను వ్రాసింది తిరిగి చదువుకోవడం ప్రారంభించేడు. మా ఊరువిూద బెంగ అంటే ఛట్, పిల్లేడంటూ డేమోనని, "మా నాన్నగారు వెంటనే, అర్జంటుగా వచ్చి పొమ్మని, ఏదో ముఖ్యవిషయం మాట్లాడాలని జాబు వ్రాసేరు" అన్నాను. చురుక్కుమన్నట్టు తలెత్తి చూసేడు.

"మీ నాన్నగారు వ్రాస్తే వెళ్లాలంటావు. అదేం పిల్లేడు. రేపు నెల్లో హాఫియర్‌ఎండింగుకు కమీషనర్ ఇనస్పెక్షనుంది. ఇప్పుడు నీవు సెలవు కావాలంటే ఎలాగ. . . పిల్లేడు." స్పీడుగా అనేసి టక్కున తలదించి చదవడం మొదలెట్టేడు. అనుకొంటూనే ఉన్నాను. శుక్రాచార్యులడ్డు పడ్డట్టు నా దారి కష్టంగా పడతాడని. ఇప్పుడేమిటి కర్తవ్యం? ఎంత కాలానికో స్వస్థలం చూడాలన్న మక్కువ కలిగితే, నా ఆశాస్వప్నాన్ని మొదలంటా నరికేశాడు. లాభం లేదు. కాళ్ళు, గడ్డం పుచ్చుకొని బ్రతిమాలాలి. కాకపోతే అయినా సహించి పని చేసుకోవాలి. ఆయన చిరాకు పడ్డాడని నేనూ ఆగ్రహిస్తే అరిటాకు ముల్లూ సామెతలా అవుతుంది. మాట్లాడకుండా సీట్లోకి వెళ్ళి కూర్చుని ఫైల్లో తల దూర్చేను.

చేతులు ఫైల్లో కాగితాల్ని తిప్పుతున్నాయే గాని, కళ్ళకు అంచులో ఉన్న అక్షరాలేవీ కనిపించడం లేదు. మా ఊరు వెడుతున్నానని, స్నేహితులందరినీ కలుసుకో బోతున్నానని ఊహించుకొని ఉత్సాహ పడిన సంఘటన లన్నీ గుర్తుకు వస్తున్నాయి. హృదయం ఏదో తెలీని బాధతో ఒక్కసారి మూల్గింది. చాలకాలం తరవాత స్వస్థలం చూడాలన్న కోరిక కలగడం, అది విఫలం కావడంతో మనస్సు మరో వేపుకు మరలడం లేదు. ఇలాంటి వెధవ ఉద్యోగంలో ఎవడు చేరమన్నాడని నన్ను నేను తిట్టుకొన్నాను. ( అలా అనుకొన్నా, అది వదిలితే మరోటి ఇప్పుడు దొరకదని తెలుసు.)

సాయంత్రం వరకు ఎలాగో గడిపి, ఆఫీసునుండి పెందరాళే ( అంటే చీకటిపడకుండా అనుకోవేరు.

మామూలు టైముకి రావడం అంటే మా దృష్టిలో రాత్రి 8 గంటలకు. ఈ రోజు ఆరు గంటలకు) బయలుదేరాను. కొస్సేపు బుద్ధి కాలేదు. మెల్లిగా ఆలోచిస్తూ నడుస్తున్నాను. మళ్ళీ సిటీ బస్సు రావాలంటే చాలా దూరం. వెంటనే గదికి వెళ్ళాలనిపించ లేదు. పబ్లిక్‌గార్డెన్సు వైపు నడిచేను. అక్కడ కాసేపు కూచుంటే నా సమస్యకు ఏదైనా పరిష్కారమార్గం దొరక్కపోతుందా అని ఆశ.

చీకటి సంధ్యారాణిని కౌగిలించుకొంటున్నది. ఆకాశంలో నక్షత్రాలు మెరిసిపోతున్నా, చీకటి అంద చూసుకొని మురిసిపోతున్నాయి. మెల్లిగా, గార్డెన్సు మెయిన్‌గేటు దాటి చిల్డ్రన్సు పార్కు దగ్గర లానులో చతికిల బడ్డాను. సహృదయతో సహా... ప్రశాంత వాతావరణం కోసం ఎంతో దూరంనుండి చాలామంది వస్తూంటారు. కానీ వాళ్ళని, నా సమస్య అంత తీవ్రంగా ఉండదనిపిస్తున్నది. గార్డెన్సులో లైట్లు వెలగనారంభించేయి. చేతులు తలకింద పెట్టుకొని ఆకాశంవేపు చూస్తూ పడుకొన్నాను.

దూరాన ఎవరో దంపతులు కూచున్నారు. వాళ్ళకి దగ్గరలో ఓ కుర్రాడు ఆడుకొంటున్నాడు. అటే చూస్తున్నాను. ఆడుతూ ఆడుతూ క్రిందపడిపోయేడు కుర్రాడు. వెంటనే తండ్రి ఎత్తుకొని సముదాయించినా ఏడుపు మానడం లేదు. "ఏడవకు నాన్నా. ఏడ్వ కుండా ఉంటే నీ కిష్ట మొచ్చినవి కొనిస్తాను." అంటూ నడుస్తూ చెబుతున్నాడు. తటుక్కుమన్నది నా మానసమందేదో.

'ఆం అంతే. . . అదే. . . వెరీగుడ్ ఐడియా! కోం అస్త్రానికి తిరుగుండకూడదు. ఆ దంపతుల్ని చూడకపోతే నాకీ ఆలోచన తట్టేది' కాదు అని మనసులోనే వాళ్ళ నభినందించాను. హుషారుగా పైకిలేచి త్వరత్వరగా నా గదివేపు నడక సాగించేను.

* * *

ఆదివారం. కాకుంగోలతో మెలకువ వచ్చింది. వెంటనే కాలకృత్యాలు ముగించి, శీలాయాగుళ్ళ రూపుదిద్దిన ఆ శ్రీనివాస క్యాలెండరు ముందు నిలబడ్డాను. 'ఆపద్బాంధవా, అనాధరక్షకా, వేంకటేశా. . . కలియుగాన వరాల దేవుడివన్న కీర్తి సంపాదించి నిత్యకళ్యాణమూ పచ్చతోరణాలతో వెలుగొందుతున్నావు. నేను తలపెట్టిన పని జయప్రదం చెయ్యి తండ్రీ. . .' అని రెండు చేతులూ జోడించి దణ్ణం పెట్టేను గోడకు తగిలించిన కాలెండరు ఏడుకొండలవాడికి. రూముకు తాళం వేసి మా సూపర్వైజర్ ఇంటివేపు బయలుదేరాను. బొగ్గులకుంటలో ఉంటున్న ఆయనింటికి వెళ్ళేప్పటికి అరగంట పట్టింది.

మా సూపర్వైజర్ స్వస్థలం హైదరాబాదు కావడంవల్ల, ఓ చిన్న ఇల్లు కట్టుకున్నాడు. నా బోటి వాళ్ళ బెంగను అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఇల్లు చూడముచ్చటగా ఉంది. చుట్టూ ప్రహారీ ఉండటం మరింత ఆకర్షణ. ఇంటికీ, ప్రహారికి మధ్య ఖాళీ స్థలంలో రకరకాల పూలమొక్క[illegible] ఊగుతున్నాయి. ఇంటిగుమ్మ[illegible] కంకరరాళ్ళ [illegible] స్వాగతవచనాలతో [illegible]

డి. త్రినాథరావు

విలుగా ఆ మొక్కలమధ్య లాన్సున్నాయి. ఓ క్షణం సౌందర్యావలోకనంతో వచ్చిన పని మరిచిపోయేను. వెంటనే జ్ఞప్తివచ్చి, గేటు తీసుకొని లోపల ప్రవేశించేను.

ఎక్కడా అలికిడి లేదు. అలాంటి నిశ్శబ్దం భయంకరంగా ఉంటుంది. అడుగులో అడుగు వేస్తూ ముందుకు నడుస్తున్నాను. ఎవరి జాడా లేదు. నేను వేసుకొన్న ప్లాను విఫలమైతుందేమోనన్న భయమూ లేకపోలేదు.

ఇంటిముందు గొలుసుతో బంధించబడిన అల్సేషియన్ కుక్క కళ్ళు మిటకరించి తీవ్రంగా నన్నే చూస్తున్నది. దానికళ్ళు చూస్తుంటే మా మాంచ్యోజరే అక్కడుండి "సెలవు కోసం వచ్చావా, నువ్వు అరిచి గీపెట్టినా ఇవ్వను. ఇవ్వనంటే ఇవ్వను. ముందిక్కడనుండి ఫో" అని అరుస్తున్నట్టనిపించింది. నన్ను చూసి మొరుగుతుందేమోనన్న భయం వేసింది. అలాగే చూస్తోంది. ఇంకో అడుగు ముందుకు వేశానా, శంఖారావం మోగించేందుకు సిద్ధంగా ఉంది.

ఇంతలో ఇంట్లోనుండి మా మానేజర్ మూడేళ్ల పుత్రుడు చేతిలో ఓ కాయితంతో పరిగెత్తుకు రావడంతో నా కెక్కడలేని ఆనందం కలిగింది. నా ప్లాను ప్రథమదశ పూర్తి కావస్తున్నదని సంబరపడ్డాను. కానీ ఆ వెనకాలే "సుందరా, సుందరా" అంటూ మావారు ( అదే మా మానేజరు లెండి) పరిగెత్తుకు రావడంతో నీరసపడిపోయాను.

"ఆ కాగితం ముందిలా తే" అంటూ ఆయన లాక్కోబోయేడు.

"ఊహూఁ" అంటూ పరిగెత్తేడు. ఆయన ఆ వెనకే పరిగెత్తబోయి నన్ను చూసి టక్కున ఆగిపోయేడు. ఓ నమస్కారబాణం వదిలేను. దివ్యంగ కళ్ళజోడునుండి దూసుకుపోయింది. ఆ దూసుకుపోవడంలో జారిన కళ్ళజోడును సవరించుకొని ఆశ్చర్యంగా చూసి ప్రత్యభివాదం చేసేడు. పరిగెత్తుకొని నావేపు వస్తున్న సుందరం రాయితగిలి కిందపడి, ఏడ్పు మొదలెట్టేడు. అనుకోకుండా అనేక అవకాశాలు నా ప్లానుకు దోహదం చేస్తున్నాయి. వెంటనే సుందరాన్ని పైకెత్తుకొన్నాను. ఏడుస్తూనే ఉన్నాడు.

"ఏమమ్మా దెబ్బ తగిలిందా!" అని కన్నీళ్లు తుడుస్తూ అడిగేను. అవునన్నట్టు చేతులతో కళ్ళు నలుపుతూ తల ఊపేడు.

"ఎవరు కొట్టేరు బాబూ నిన్ను?" చిబుకం పుచ్చుకొని లాలిస్తూ ప్రశ్నించేను. వేలితో తండ్రిని చూపిస్తూ "డాడీ" అన్నాడు.

"మరి నాన్నారి కాయితం తీసుకోవచ్చా. పెద్దాళ్ళవి పిల్లలు తీయకూడదు మరి." అని ఆయన్ని వెనకేసుకొని మాట్లాడబోయేను. సుందరం కోపంగా మొహం పెట్టి, తీవ్రంగా అన్నాడు.

"నే నేం తియ్యలే. ఈ కాయితం దొరికితే తెచ్చి దాచేను. . . ఒగి తీసుకొని. . . డాడీ. . . ఏమిటో రాస్తున్నారు." అని ఎదురు నేరారోపణ చేశాడు. సమాధానం ఏమిటన్నట్టు ఒడ్డిలా నవ్వుతూ చూసేను. ఆయనకికూడా నవ్వు వచ్చింది పుత్రరత్నం నేరారోపణకి.

"వెధవా, బల్లమీదనుండి కాయితం ఎగిరి కిందపడితే, ఎక్కణ్ణించో తెచ్చావా" అంటూ నవ్వేశారు.

"చూడు బాబూ, నేను నీకు మంచి మంచి బొమ్మల పుస్తకాలు తెచ్చి ఇస్తానుగానీ, నాన్నారి కాయితం ఇచ్చెయ్యి" అన్నాను.

"నా కేం నే నివ్వను" కాయితం గుండెలకు నొక్కి పట్టేడు సుందరం. గట్టిచిక్కే. ఒక పట్టాన ఇచ్చేట్టు లేడు.

"మరి నీకు రంగు రంగుల బొమ్మలపుస్తకాలు వద్దా?" నా వంక కళ్ళు విచిత్రంగా తిప్పేడు. ఉంగరాల్లా ఉన్న జుట్టు కొంత మొహంమీద పడి ఊగుతున్నది. ఎర్రగా బొద్దుగా ఉన్న సుందరం చాలా ముద్దు వస్తున్నాడు.

"కావాలి, కావాలి. . ."

"మరైతే కాయితం ఇచ్చెయ్" కండిషను చెప్పేను.

"నే నెలా రాయూ. . .లి" బుగ్గన వేలు పెట్టుకొని ఆలోచించేడు సుందరం.

"మరి బొమ్మలపుస్తకాలే కావాలో, ఈ కాయితమే కావాలో చెప్పు." మావారు బహు ఆసక్తితో వింటున్నారు. నాకు కావలసింది అదే. నేను ఒక కంట ఆయన్ని చూస్తూనే ఉన్నాను. సుందరాన్ని ఎత్తుకొన్న చెయ్యి నొప్పి పుడుతున్నది. అయినా, కథ సుఖాంతం కోసం ఓపిక పడుతున్నాను.

"బొమ్మ. . . ల పుస్తకం ఎప్పుడిస్తావు?" సుందరం నా వంక అనుమానంగా చూసేడు. నేను గంభీరంగా "సాయంత్రం తెచ్చి ఇస్తాను" అన్నాను.

"నిజంగా?" సుందరం కనులు రెపరెపలాడేయి.

"నిజంగా." అన్నాను. "ఒట్టు" అంటూ చెయ్యి చాచేడు. చేతిలో చేయివేస్తూ "ఒట్టు" అన్నాను.

డాక్టర్ వాసూస్ సుగంధ షికాయ్

మంచి రకం మైసూర్ షికాయిలో మెంతులు, బావంచాలు, వట్టివేళ్లు, చందనం మొదలైన సుగంధ ద్రవ్యములు కలిపి తయారు చేయబడినది. తలకు, కళ్ళకు చలువచేస్తుంది. శిరోజములను మృదువు పరుస్తుంది. వెంట్రుకల కుదుళ్లను ధృఢపరచి పెరుగుటకు సహాకరిస్తుంది.


Dr. VASU PRODUCTS,
Phone: 53111, HYDERABAD-27

కెయంపి
టిల్ ఆయిల్

సీలువేయబడిన 250 గ్రా., 500 గ్రా., ఒక కిలో,
2 కిలో, 4 కిలోల డబ్బాలలో లభ్యంకాగలదు.

ప్రిన్సిపాల్ ఏజంటు: కాలూరాం మహాదేవ్ ప్రసాద్,
1, మదన్ మోహన్ బర్మన్ వీధి, కలకత్తా—7.
ఢిల్లీలో బ్రాంచి.

టిల్ ఆయిల్ కొనేటప్పుడు




అది స్వచ్ఛంగా వుండేటట్లు కెయంపి వారిదే అయివుండేటట్లు చూసుకోండి.

KMP/8/101

కెయంపి వారి పరిశుద్ధమైన నువ్వులనూనె.

"ఏం చేస్తున్నావ్?" హఠాత్తుగా వచ్చిన సుందరం ప్రశ్నకు ఉలిక్కిపడ్డాను. సుందరం తెలివైనవాడు. నేను చెప్పేను. కాయితం ఇచ్చేసి దిగి వెంటనే కిందకి ఇంట్లోకి వెళ్ళిపోయేను.

"పదే అల్లరివాడవోయ్. ఇంట్లో ఉంటే సుందరం ఇలాగే చంపుతాడు. ఆ( అలా బయటికి వెళదాం నేను. టోపీతీసి." అంటూ డ్రాయింగ్‌రూంలోకి దారి తీసేడు. నేనూ అనుసరించేను. కూచున్న వెంటనే అయనే ప్రశ్నించేడు.

"ఏమిటి విశేషం, ఇలా వచ్చావు?"

"ఏం లేదు సార్, ఈ రోజు ఆదివారంకదాని ఇలా బయల్దేరేను." ఇంకా ఏం మాటాడాలి. ఋగ్రద పరిచయం లేదు. నేను అనుకొన్న ప్లాను ప్రకారం సోమవార్యులు వల్ల పడినట్లని తెలుసు. ఎంతటి వాడైనా తన పిల్లల్ని, తన వాళ్ళని గౌరవంగా ఆదరిస్తే పొంగిపోతాడు. ఇదే నాకు వచ్చిన ఊహ.

'ఎప్పు కష్టాలొస్తాయిరా, బుద్ధి నీకు' అని నా మీద నేను జాలిపడ్డాను. నేను సెలవు కోసం ఇన్ని తిప్పలా! అన్నాను. రంగంలో దూకిన తరవాత రాణి ఝాన్సీలా పోరాడవలసిందే! పోరాటం అంటే వేరే అర్థం తీసుకోకండి. అధికారులు ఎందరేని మాటలన్నా ఓర్పుగా సహించి మాకు కావలసిన పని పూర్తి చేసుకోవడమే మా పోరాటం. ఆయనే ప్రారంభించేడు.

"ఇనస్పెక్షను దగ్గరికి రావడంతో అల మునిగే పని ఉన్నుందోయ్. పనిలో ఎంత చేసినా తరగదు. అది సరే, ఆ హీరాలాలు, బంసీలాలు, ప్లాం బాధపుతుందనుకోండా. ఏం చేశావు?" రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరుడు వదల్డేదని ఆఫీసు బయటకూడా జంఝాలా, గందరగోళాలా. చిరాకు వేసింది. అయినా అది తెలియకుండా సర్దుకొన్నాను.

"నిన్ననే అయిటమ్‌గారికి సబ్మిట్ చేశాను సార్" అన్నాను.

"ఏమ్. ఏ బ్రాంచివాళ్ళు, మిగతా రిజిస్టర్లు అప్‌టుడేట్ చేశావా?" ఏమిటో రహస్యం అడుగుతున్నట్లుగా గొంతు తగ్గించి అడిగేడు. నాకు నవ్వు వచ్చింది. అయినా నవ్వలేదు. పైవాళ్ళు చెప్పడానికి యస్సార్ అనడం నేర్చుకొన్నవాడే ఆఫీసర్ల లోకి వస్తాడు. వాళ్ళు చెప్పు చేతుల్లో ఉన్నంత కాలం, ఓపిక చేసుకొని మరో అయిదు నిమిషాలు వెళ్ళగా నవ్వాలి. అంతేగాని, మిగతా వేళల నవ్వరాదు.

"నా సీట్లో ఎరియర్సంటూ ఏమీలేదు సార్." అది పూర్తిగా నిజంకాదని తెలుసు. అయినా, నా సెలవు పుకు ఇవేవీ అడ్డం కారాదు.

"అయితే ఆ రామ్మూర్తి రిజిస్టర్లు అప్‌టు డేటుగా లేవు. అతని దగ్గర కూచుని అది పూర్తి చెయ్య వోయి కాస్త. అందరూ నీలా పనిచేస్తే మాకేటొల్లుండ వోయ్." ఏదో పెద్ద కాంప్లిమెంటు ఇచ్చానని చిరు నవ్వుతో నన్ను చూసేడు. నా గుండెల్లో రాయిపడింది. కథ అడ్డం తిరిగింది. నాకు ఎరియర్సేదంటే ఇంకోడి ఎరియర్స్ చెయ్యమనా?

చీ చీ, వాళ్ళెప్పుడూ ఇంతే. ఎప్పుడేదైనా అవసరమైతే నా పని పూర్తి చేసుకున్నాను. ఇంతవుతూ సిగరెట్లు తగలేస్తూ, పనిచెయ్యనివాడి పని నేను చెయ్యాలట.



పూజా సమయం

చిత్రం—ఎ. వి. గీత (మద్రాసు—20)

హరి భగవంతుడా! గుమాస్తా బ్రతుకు ఎంత అధ్వాన్నంగా చేసేవయ్యా! ఎలా ఈ గండం గడిచి బయట పడటం? శ్రీ శ్రీనివాసా! అన్నిటికీ నీవే ఉన్నావు!

"సార్, అతని సీటు నాకు మరీ అయోమయంగా ఉంటుంది" ఏదో చెప్పి తప్పుకోవాలని ప్రారంభించేను.

"పరవాలేదయ్యా, అందుకే నిన్నడిగింది సహాయం చెయ్యమంటున్నాను."

"సరే సార్. చెప్తా చేస్తాను... ఎల్లుండి నుండి పన్నెండు రోజులు సెలవులివ్వాలి...." నసిగేను. ఆయన అంగీకారం చూసేను. కాని ఆఫీసులో చూసిన చూపులాడు. ఇప్పుడిలా ...

"ఈ టైంలో నువ్వడిగితే బావుండదోయ్. అయినా చేసాలోచిద్దాంలే." వాతావరణం చల్లబడిన దను కొన్నాను. నా ఆశ చిగురిస్తూంది. కాసేపు ఆఫీసు విషయాలే మాట్లాడవలసి వచ్చింది. ఆ పదిహేను నిమిషాలు. "మీరు బుద్ధికి బృహస్పతులని, వీరత్వానికి అభిమన్యుడని, దానానికి కర్ణుడని (ఇవేమీకాదని, పీటన్నిటికీ సరిగ్గా వ్యతిరేకంగా అని తెలుసు) తైరు పించిందనుగా కొట్టేను. ఈ దెబ్బతో సెలవుతో పేసిన పని ఉన్నట్టు ఉన్నేదని గ్రహించాను.

* * *

పీటుగా ఆడవారలు పడిగంటలకల్లా రామ్మూర్తి సీటు దగ్గర చేరేను. అతని రిజిస్టరు తియ్యమన్నాను. నేను కొన్ని వ్రాస్తూ, అతన్ని కొన్ని వ్రాయమని పురమాయించేను. అనుకోని ఈ కోవ లేమను చూసి కొన్ని నిమిషాలు మూర్ఛపోయేడు. గ్లాసులో నీళ్ళు మొహంమీద జల్లి తాగమని చేతి కిచ్చాను. 'గడగడ' తాగేసి కళ్ళు నులుపుకొని మరీ చూసేడు.

"ఏమిటలా చూస్తున్నావు" చిరాగ్గా ప్రశ్నించేను.

"అబ్బే, ఏంలేదు గురూ. హఠాత్తుగా నా మీద నీ కింత దయ కలిగితే ఊపిరి అందడంలేదు" పూర్తిగా అందకుండా సొయినా బావుణ్ణనిపించింది.

"నీమీద వల్లమాలిన ప్రేమేం కాదు. నాకోసమే చేస్తున్నాను." ముక్తసరిగా చెప్పేను. ఏమను కొన్నాడో ఏమో మాట్లాడకుండా ప్రారంభించేడు.

సాయంత్రందాకా కదలకుండా కూచుని పని చేసేను. చాలా రిజిస్టర్లు పని పూర్తి చేసేను. చేసిన పని మావారికి చూపించి 'పెర్మిట్' అనే ఓరల్ సిగ్నల్ సంపాదించేను.

"ఇదో రాజా, కుసుమకుమారి స్టైలు కాస్త డిస్ప్లే చేస్తూ కూర్చో" అన్నాడు. అప్పుడు మరి అయిష్టంగానే కూర్చున్నాను. ఓ అరగంట మాత్రం పెట్టిని పిదప ఆఫీస్ రిమార్కు బయటురపడేను. ఆ నెలనే సెలవు దరఖాస్తు ఇచ్చుకున్నేను. స్టైనుండి ప్రతిని కంటా చూసేడు. అన్నై డ్యూటరుపైరు బుద్ధ గోమ్మ న్నాడు. ముప్పయి రెండుసార్లు కళ్ళజోడు తీసి మళ్ళీ పెట్టుకొన్నాను. కుర్చీ వెనక్కి జారగలపడి కళ్ళు మూసుకొన్నాడు, కొన్ని క్షణాలు.

"అయితే వెళ్ళక తప్పదంటావా?"

ఇంత అన్నీ పడుతున్నదెందుకు? అందుకోసం గదూ?

"చాలా అర్జెంటని నాన్నగారు వ్రాసేరు. అందుకే మిమ్మల్ని . . ." నసిగేను.

"మళ్ళీ సోమవారానికల్లా వచ్చేస్తావు కదూ."

"తప్పకుండా సార్." ఎంతో ప్యాను లోపలికి వచ్చేడు.

"రాజాసాబ్, ఆఫీస్ బాస్ అయితే . . ." అని లోపలి వెళ్ళిపోయేడు. ఒళ్ళుమండింది కుంగిపోయేను. ఎంతో కష్టపడి ఓ చిన్న అబద్ధం చెప్పి సెలవు దొరుకుతుంది...

అయినా ఊరుకునేరా ఇప్పుడే రావాలి, తప్పదు? ఎవర్నిని ఏం లాభం? తప్పకపోయిందనాలా ఓ పోతా ఏమి బయటకు రాలేను.

"రాజా, మీ నాన్నగారే పిలిచినట్లున్నారు కదా. ఇక సెలవు అనవసరం అనుకొంటా." ఆయనమీద జాలేకోపం వచ్చింది.

"ఆయనకూ నేను ఏన్నాళ్ళకి రాకపోతే ఆ విషయం ఏదో కనుక్కొని మరి లాక్కుపోవాలని చెప్పి ఉంటారు" అన్నాను విసురుగా. మా వారి ముఖ కవళిక లు అపుడు చూడవలసిందేగాని వర్ణించ వేలు తలలున్న ఆదిశేషునికైనా తరంకాదు! ఏమనుకున్నాడో ఓసా అంటూ సైకిలెక్కి తుర్రుమన్నాడు.

వెళ్ళేసరికి పీటుదగ్గర మా నాన్నగారు కూర్చుని ఉన్నారు.

"ఏరా రాజా, ఆఫీసుపని బాగా ఉన్నట్టున్నావే. ఏంలేదురా, మన డాక్టరుగారు, ఇక్కడెవరో తెలిసిన

వారిచేత నా కళ్ళు పరీక్ష చేయిద్దామంటే వచ్చేను. సాయంత్రం వెళ్ళిపోదామనుకుంటున్నా."

"నాకూ రావాలని ఉంది, కానీ . . . "

"అహహా. మీకు రావాలని లేదని నేననను. ఆఫీసు పని చూస్తున్నావు గదా" ఇవే మాటలు మా సూపర్వైజరు వింటే నాకు పిలుపు సున్న. ఇలా కాదని కాఫీ హోటలుకి దారితీసేను. అక్కడ జరిగిన సంగతులన్నీ విశదీకరించేను. నాకు చాలా బెంగగా ఉన్నదని చెప్పేను. ఒక్క క్షణం ఆలోచించి సరేనన్నారు. నా మనస్సు తేలికపడింది.

పరాసరి సూపర్వైజరు దగ్గిరికి తీసుకువెళ్లి పరిచయం చేసేను. నమస్కారం తతంగం ముగిసిన పిదపే ముక్కుసూటిగా అడిగేశారు మా నాన్నగారు.

"మావాణ్ణి అర్జంటుగా పంపాలండి. ఉద్యోగంలో చేరిన పిమ్మట ఇంతవరకు వాడు ఒక్కసారయినా రాలేదు, ఇంటికి. . . " ఈయన నాలుగు దులిపేట్టున్నాడనుకున్నాడో ఏమో వెంటనే అడ్డుతగిలేరు మానాను.

"నాకు చెప్పేడండీ మీవాడు. ఇదో సెలవు కాగితం కూడా ఇచ్చేడు. గ్రాంటు చేసినట్టు ఇందాకనే చెప్పేనే. మీకు చెప్పలేదా?"

ఆహా. టక్కున ఎంత అబద్ధం ఆడేడు! చివరవరకు "ఎందుకులే, ఎలా, అనవసరం" వంటి పదాలతో నన్ను చంపి ఇపుడిలా మాట్లేడు ప్లేటు. అందుకే అన్నారు...

ఆ సాయంకాలం అతి కష్టంమీద మా నాన్నారితో పాటు, చిన్న సూటుకేసుతోసహా నాంపల్లి స్టేషనుకి చేరుకున్నాను. పూరి ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగింది. మళ్లీ ఆఫీసునుండి ఎవడేనా వస్తాడేమోనన్న భయంగానుంది.

"అయ్యగారు అర్జంటుగా రమ్మంటున్నారు. బోర్డు మెంబరెవరో వస్తున్నారట" అంటే చాలు! ఇలాంటి ఆఫీసుకి మా నాన్నగారి కాంప్లిమెంటు "మీ సూపర్వైజరు చాలా మంచివాడోయ్. అనవసరంగా నన్ను కంగారు పెట్టావని."

భయం భయంగా గేటువేపు చూస్తున్నాను. ఆఫీసు ప్యూను చిదంబరం కన్పించేడు. గుండె పనిచేయడం మానివేసింది. వాడు సూటిగా నేనున్న కంపార్టుమెంటు దగ్గిరికే వస్తున్నాడు. తలదిమ్మెక్కిపోయింది. ముక్కోటి దేవతలు గిర్రున తిరుగుతున్నారు బుర్రలో. స్పృహ తప్పుతున్నట్టుగా ఫీలయ్యేను. వాడు దగ్గిరికి వచ్చి నిలబడ్డాడు. క్రిందపడిపోతున్నాను. "అయ్యా" అన్నాడు. టక్కున తెలివిలోకి వచ్చేశాను. "ఏ . . ఏ . . ఏం చిదంబరం?" అన్నాను.

"మీ టీనుబాటీగం ఇవ్వలేదుట. సూపర్వైజరు గారు అడిగి తెమ్మన్నారు."

హమ్మయ్య హడావిడిలో మరిచిపోయాను. బ్రతికించాడు. జేబులో చెయ్యి పెట్టేను. తాళం లేదు. ఏమైందని? కంగారుగా చూసుకొన్నాను. ఆఁ. గుర్తు వచ్చింది.

"చిదంబరం, జగదీశ్‌కి హేండోవర్ చేసేనని చెప్పు" అన్నాను. ముఖానికి పట్టిన చెమట రుమాలుతో తుడుస్తూ.

"అలాగేనయ్యా" అంటూ వెనుదిరిగేడు.

పూరి ఎక్స్‌ప్రెస్ గట్టిగా గావుకేక పెట్టి బయల్దేరింది స్టేషన్లోని రణగొణ ధ్వనులను భరించలేక. నా ప్రాణం కుదుటబడింది.

కథ అడ్డం తిరిగిందా . . . ? అది ఇప్పటివరకూ నా కున్న సందేహం ( బహుశా మీకూనూ ) కాని ఇపుడు తీరగలేదని గట్టిగా విశ్వసిస్తున్నాను. ఏమో చెప్పలేం. . . ★

## న్యాయనిర్ణయం

"మలయే భిల్ల పురంధ్రీ
చందన కాష్ఠ మింధనీకురుతే"

కేరళరాజ్యంలో ఒక భిల్లవనిత చందనాన్ని వంటచెరకుగా ఉపయోగించిందట. ఇది సంస్కృతంలోని చక్కని సుభాషితం. దీన్ని చదువుతుంటే, కవి ఎంత చక్కగా భావించాడు అనిపిస్తుంది. ఒక అందమైన చిత్రం కనుల ముందు కనిపిస్తుంది.

1886 లో కేరళలో పటవారీ వాసి కెట్టికాడు, అతని మిత్రులు కలిసి అడవికి వెళ్ళి, చందనం నరికి తెచ్చుకున్నారు. దానిని కెట్టికాడు ఇల్లు కట్టుకోవడంలో ఉపయోగించుకున్నాడు. అతడు అటవీసంపదను దొంగతనం చేశాడని, అడవుల చట్టం ఒక సూత్రం మేరకు అతను శిక్షార్హుడని అడవుల అధికారులు కోర్టులో దావా చేశారు. న్యాయమూర్తి అతను దోషిగా నిర్ణయించి, ఇంటికి వాడుకున్న చందనం అధికారుల స్వాధీనం చేయుమని తీర్పు ఇచ్చాడు. అతను మద్రాసు హైకోర్టుకు నివేదించుకున్నాడు. హైకోర్టు న్యాయమూర్తి పార్కర్ ఉభయ వాదాలు విని 1886 ఏప్రిల్ 28 న తీర్పు ఇచ్చాడు.

ముద్దాయి దొంగతనం చేసినది వాస్తవమే. అడవుల చట్టాన్ని ధిక్కరించాడు. అతను ఇంటి నిర్మాణంలో ఉపయోగించిన చందనాన్ని తిరిగి ఇమ్మనే అధికారం అడవి అధికారులకు లేదు. దానిని ఇంటికి ఉపయోగించగానే అది స్థిరాస్తి అయింది. స్థిరాస్తిని చరాస్తిగా అధికారులు స్వాధీనం చేసుకో వీలు లేదు."

ఇంగ్లీషువారు న్యాయాన్ని గాడిదతో పోల్చుతారు. ఇందుకేనేమో అనిపిస్తుంది.

* * *

## స్వామి లక్ష్యానంద్

"నేను ఎలా తాగుబోతునైనాను" అనే పుస్తకం 1935 లో మరాటీలో ప్రచురితమైంది. అది చదవడానికి ఎంత కుతూహలంగా ఉందో, దాని వెనక కథ వినడానికి అంతకంటే ఆసక్తిదాయకంగా ఉంది.

ఆ పుస్తకం రాసినవాడు ఒక పచ్చితాగుబోతు. అతని పేరు చితాళే. తాగుడు కోసం డబ్బు సంపాదించాలనే సంకల్పం కలిగింది. 50 ఏళ్ళుగా మద్యపానం అలవాటు ఉన్నది అతనికి. 1935లో ప్రముఖ మరాటీ రచయిత కరందికర్‌ను కలుసుకుని, తనకు తాగడానికి డబ్బు కావాలని, తన 'తాగుబోతుజీవితం' ఇమ్మని అడిగాడు. అతను తన కథ చెప్పగా, కరందికర్ వ్రాశాడు. పుస్తకంపై వచ్చే లాభం చెరి సగం. పుస్తకం అచ్చయింది. తాగుడు విరమించడానికి చితాళే చేసిన ప్రయత్నాలన్నీ చక్కగా విశదీకరించారు. ఎంత ప్రయత్నించి, అలవాటు మానలేకపోయినా డట. మొదటి దఫా తాగాలనిపించినపుడే ఆ కోరికను అణంచడం మంచిది అని సారాంశం.

ఆ తరవాత 15 సంవత్సరాలకు అనుకోని సంఘటనలు జరిగాయి. నిజానికి అలాగ జరుగుతుందని చితాళే ఊహించ లేదు. 1944 లో పట్టుదలతో, మిత్రుల సహాయతో అతను తాగుడుకు స్వస్తి చెప్పాడు. సన్యాసి అయినాడు. స్వామి లక్ష్యానంద్‌గా మారిపోయాడు. ఆయన స్వామి కావడంతో పుస్తకం పేరు మారింది. "నేను ఎలా తాగుబోతునైనాను ... ఎలా తాగుడు మానగలిగాను" 1950 లో ఆ పుస్తకం రెండవ ముద్రణ జరిగినపుడు, త్రాగుడు ఎలా మానింది దానిలో అనుబంధంగా చేర్చాడు.

ఆ పుస్తకం విలువ పెరిగింది. సమాజాభివృద్ధి శాఖవారి దృష్టి దానిపైన బడ్డది. పుదుచ్చేరి గవర్నరు శ్రీ సయాజీరావ్‌సీలం, బొంబాయి మద్యనిషేధవారోత్సవాల సందర్భంలో దానిని ఆవిష్కరించారు. ఆ ఉత్సవానికి బొంబాయి మంత్రి శ్రీ వి. ఎస్. మెహతా అధ్యక్షత వహించారు. రచయిత శ్రీ చితాళే, స్వామి లక్ష్యానందను ప్రత్యేకంగా ఆహ్వానించి, సభలో పరిచయం చేశారు. కేవలం లక్ష్యంతో, పట్టుదలతో దుర్వ్యసనాన్ని అధిగమించవచ్చునని, అందుకు స్వామీజీ ప్రత్యక్ష నిదర్శనమని పెద్దలు అభిభాషించారు.

* * *

## ఏనుగులతో వ్యవసాయం

ఉత్తరప్రదేశ్‌లో ఏనుగులబెడద ఎక్కువ. అవి గుంపులుగా అడవినుండి వచ్చి, పంటచేలను నాశనం చేస్తుంటాయి. ఈ ఏనుగులను పట్టి, విదేశాలకు అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం విజ్ఞులకు నచ్చలేదు. అది మన అహింసా సిద్ధాంతానికి వ్యతిరేకమని వారు భావించారు. ఆ ఏనుగులను పట్టి, మచ్చిక చేసి, వ్యవసాయానికి ఉపయోగించవచ్చునని వ్యవసాయవిపుణులు చెప్పారు. ట్రాక్టర్లకన్న ఏనుగులను వ్యవసాయానికి ఉపయోగించడం లాభకరం. ట్రాక్టర్‌ఖరీదు 15 వేల రూపాయలు. అది అయిదేళ్ళకంటే పనిచేయదు. ఏనుగు నాలుగు వేలకు దొరుకుతుంది. 50 ఏండ్లు పని చేస్తుంది.

—వి. ఎస్. సుక్తాంకర్